శ్రీవారి శాశ్వత అన్నదాన పథకానికి విరాళం

దాత శ్రీప్రియకు రసీదు పత్రాన్ని అందజేస్తున్న ఏఈవో దుర్గారావు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి శాశ్వత అన్నదాన పథకానికి రూ.2.01 లక్షల విరాళం సమకూరింది. ఏలూరులోని సత్రంపాడుకు చెందిన పెద్ది శ్రీప్రియ రూ.1.01 లక్షలు, హైదరాబాద్‌కు చెందిన నిడుముక్కల గంగాధర రావు రూ.లక్ష విరాళం ఇచ్చారు. వారు ఈ సొమ్మును ఆలయ కార్యాలయంలో బుధవారం జమ చేశారు. ఈ సందర్భంగా ఈవో వేంద్ర త్రినాథరావు, ఏఈవో దుర్గారావు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదం, నిత్యాన్నదాన రసీదులు అందజేశారు.

వృద్ధులకు న్యాయ సహాయం అందజేస్తాం

నిర్వాహకులకు సూచనలిస్తున్న శ్రీలక్ష్మి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: వృద్ధులకు న్యాయ సేవాధికార సంస్థ అవసరమైన న్యాయ సహాయం అందజేస్తుందని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. పత్తేబాద లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. అక్కడ వసతి పొందుతున్న వృద్ధులతో మాట్లాడారు. సౌకర్యాలను గమనించారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. వృద్ధులకు అండగా ఉంటామని, ఆధైర్య పడొద్దని భరోసానిచ్చారు. నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ముందస్తు సాగుతో సత్ఫలితాలు

ఈనాడు మీతోడు

- శాస్త్రీయ విధానాలతో ఎల్‌నినోను అధిగమించొచ్చు
- 'ఈనాడు ఫోన్ ఇన్'లో కేవీకే శాస్త్రవేత్తలు

ఉండి, న్యూస్‌టుడే: 'భూస్వభావం ఆధారంగా వరి వంగడాలను ఎంచుకోండి. ముందస్తు సాగుతో వ్యవసాయంలో సత్ఫలితాలు సాధించొచ్చు. నత్రజని వంటి ఎరువుల వినియోగాన్ని తగ్గించి శాస్త్రీయ విధానాలను అవలంబిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించొచ్చు. ఉభయ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో వరి కాలువలపై ఆధారపడి సాగవుతోంది.' అని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు, పంటల ఉత్పత్తి విభాగం శాస్త్రవేత్త పి.వినయలక్ష్మి తెలిపారు. 'ఈనాడు' బుధవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో రైతుల నుంచి వచ్చిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలిచ్చారు.

? మావి కాలువ శివారు భూములు. రొయ్యల చెరువుల సమీపంలో ఉన్నాయి. చౌడు సమస్య అధిగమించడం ఎలా..? - **ఎన్.సుబ్బారావు, మొగల్తూరు, కె.మీనారావు, నిడమర్రు, జి.సుందర్రావు, దెందులూరు**

» కాలువ శివారు భూములకు నీటి ఎద్దడి ఎక్కువ. అటువంటి ప్రాంతాలకు సకాలంలో నీరందదు. రొయ్యల చెరువులకు దగ్గరగా ఉన్న వ్యవసాయ భూముల్లో చౌడు శాతం పెరిగే ప్రమాదముంది. ఈ ప్రదేశాల్లో ప్రవహించే నీటిలో ఉప్పు శాతం ఉండొచ్చు. భూములు ఒకసారి ఎండితే ఆ నీటిలో ఉప్పు లవణాలు పైకి తేలే ప్రమాదముంది. సాధ్యమైనంత వరకూ కనీసం నీరు పలచగానైనా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి. జీలుగ, పిల్లిపెసర, జనుము వంటి పచ్చిరొట్ట సాగు చేస్తే ఈ సమస్యను కొంతవరకూ అధిగమించొచ్చు.

మాట్లాడుతున్న మల్లికార్జునరావు, వినయలక్ష్మి

? చౌడు భూముల్లో సాగుకు అనువైన వరి రకాలను వివరించండి. - **భాస్కరరావు, పాలకొల్లు, రాజశేఖర్, భీమవరం**

» చౌడు భూముల్లో మొక్కలు ఎర్రబడిపోవడం, పొట్ట దశలో గింజలు తాళిపోవడం తదితర సమస్యలుంటాయి. అటువంటి చోట్ల ఎంటీయూ 1293 రకం కొంతవరకూ చౌడుని తట్టుకుంటోంది. దిగుబడికి నష్టం ఉండదు.

? మా భూముల్లో నవధాన్యాలు చల్లి 35 రోజులైంది. వాటిని ఎప్పుడు దమ్ము చేయమంటారు. - **కె.లక్ష్మణరావు, ఉంగుటూరు, ఎస్.వెంకటేశ్వరరాజు, ఆకివీడు**

» నవధాన్యాలు చల్లిన చోట్ల ఆలస్యంగా దమ్ము చేస్తున్నారు. వాటిల్లో జీలుగ ఉంటోంది. దమ్ము చేసినా నేలలో ఆ కాండాలు మిగిలిపోతున్నాయి. 30 రోజుల్లోపు, జీలుగ పూత దశలో లేతగా ఉన్నప్పుడే దమ్ము చేస్తే భూమిలో అవి త్వరగా కుళ్లిపోతాయి.

సమస్య: ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉందని చెబుతున్నారు. వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. - **జి.ప్రసాదరావు, ఇరగవరం, సత్యనారాయణరాజు, యండగండి, శ్రీహరి నారాయణ, భీమడోలు**

» సమాధానం: ఎల్‌నినో ప్రభావంతో కాలువల శివారు, మెరక భూముల్లో నీరు తగ్గొచ్చని భావిస్తున్నాం. చేలు ఎండిపోయేంత పరిస్థితి రాకపోవచ్చు. చిరుపొట్ట దశలో 19-19-19 లాంటి ఎరువులు పిచికారీ చేస్తే అవసరమైన పోషకాలు మొక్కకు లభ్యమవుతాయి. గింజ గట్టి పడుతుంది.

అదనపు ఎస్పీగా ప్రసాదరావు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా అదనపు ఎస్పీగా వై.ప్రసాదరావు నియమితులయ్యారు. నిర్లక్ష్యంలో ఉన్న ఆయనకు ఏలూరు ఏఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఏఎస్పీలకు పోస్టింగ్‌లు కల్పిస్తూ బుధవారం డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఏఎస్పీగా పని చేసిన నక్కా సూర్యచంద్రరావు రెణ్నెల్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. అప్పట్నుంచి పోస్టు ఖాళీగా ఉంది.

రేపట్నుంచి మహిళలకు కుట్టు శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం శ్రీరాంపురంలోని గాంధీ కస్తూర్బా భవనంలో.. వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ నెల 19 నుంచి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ కన్వీనరు ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. కుట్టుతోపాటు ఎంబ్రాయిడరీ, శారీ పెయింటింగ్ నేర్పిస్తామని చెప్పారు. రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిక్షణ ఉంటుందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

వారధరు గారు తేదీ: 20-6-2026 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

నరసాపురం పురపాలక సంఘము

నరసాపురం పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘం నిధులతో వివిధ పనులు చేపట్టుటకు

ఈ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 526/2024/ఇ1 మరియు ఇ2, తేది. 17-06-2026

1. బిడ్ అమ్మకం ప్రారంభ తేది మరియు సమయం : 18-06-2026 ఉగం.11.30లకు
2. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం : 03-07-2026 సాగం. 4.00 లకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం : 03-07-2026 సాగం. 4.30లకు

తదుపరి వివరాలను www.eprocurement.gov.in లోని 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

నరసాపురం పురపాలక సంఘం సం/- కమిషనర్

నరసాపురం ఫోన్ నెం. 08814 - 273332 నరసాపురం మునిసిపాలిటీ

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION

(A GOVT. OF A.P. UNDERTAKING)

REGIONAL OFFICE::RAJAHMUNDRY

H.No.86-8-10/4, Flat No. F3 & F4, First Floor, Grandhi Plaza, Tilak Road, Rajahmundry - 533103

Email ID : rmapswcrjy@gmail.com

Tender No. SWC/B4/ H&T/Kamavarapukota/2024-26, Dated: 17.06.2026.

NOTICE INVITING TENDERS ON AD-HOC BASIS

Ad-hoc tenders are invited from the interested parties for appointment of Ad-hoc Handling & Transport Contractor at State Warehouse godowns at **Kamavarapukota(Own), Eluru** District.

Sale of Tenders: APSWC, Regional Office, Rajahmundry from **18.06.26 to 22.06.26.** For further details contact at the above office or by over Mobile No: 98490 59571.

REGIONAL MANAGER

జిల్లాలు దాటి.. ఏలూరులో పట్టుబడి!

గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారిపై దూసుకెళ్లే కారు.. అందులో సరకు.. దానికిముందు ఎస్కార్టుగా ఓ ద్విచక్ర వాహనం. ఇలా గుట్టుగా ఒడిశా నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి గంజాయి తరలిస్తున్న నిందితులు ఏలూరు పోలీసులకు చిక్కారు. వారి నుంచి 32 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని.. నలుగురిని అరెస్టు చేశారు. వీరంతా గతంలోనూ గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన వారే. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు.

తనిఖీల్లో అడ్డంగా దొరికి.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై రమేశ్, ఈగల్ బృందం నగర శివారు సీతారామపురం సమీపంలో బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కారు డిక్కీలోని 18 పొట్లాల్లో 32 కిలోల గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరిని, కారుకు ఎస్కార్టుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో ఇద్దరిని కలిసి మొత్తం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. గంజాయి, కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఒడిశాలో గంజాయిని కొని.. చింతపల్లి, రాజమహేంద్రవరం మీదుగా శ్రీకాళహస్తికి తరలిస్తున్నట్లు తేల్చారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

నిందితులు వీరే.. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం దోనిపాలాలు గ్రామానికి చెందిన బోనంగి నానాజీ, దోనిపాలాలకు చెందిన బోనంగి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నామవరానికి చెందిన మర్ల పూడి దుర్గాప్రసాద్, అదే జిల్లా మాకవరపాలెం మండలం భీమబోయినపాలేనికి చెందిన మురుకుట్టి ఈశ్వర సాయిసతీశ్ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించారు. మరో ఇద్దరి ప్రమేయం ఉండగా.. వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈశ్వర సాయి సతీష్, సత్యనారాయణపై పాత కేసులున్నాయని.. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాల్లో ఇప్పటికే పలుమార్లు పట్టుబడ్డారన్నారు. అవసరమైతే నిందితులపై పీడీ యాక్ట్ అమలుకు పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అత్యవసర బండి.. ఆయొచ్చిందండీ!

- సోమవారం యర్రబోరుకు చెందిన నిమ్మల రాంబాబు వేలేరుపాడు వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగింది. దీంతో వేలేరుపాడు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్థానికంగా 108 వాహనం లేకపోవడంతో కుక్కునూరు నుంచి ప్రమాదం జరిగిన గంటకు వేలేరుపాడు చేరుకుంది. జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించే సమయంలో మార్గం మధ్యలోనే రాంబాబు మృతిచెందారు.
- కట్కూరుకు చెందిన ప్రసాద్ రెడ్డి ద్విచక్ర వాహనం బుధవారం అదుపు తప్పడంతో ప్రమాదం జరిగి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం లేకపోవడంతో కారు కిరాయికి మాట్లాడుకుని ఏలూరుకు వెళ్లారు.

క్షతగాత్రుడిని కారులో తీసుకెళ్తూ..

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 108 వాహనం అందుబాటులో లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయించేందుకు వాహనాన్ని 16 రోజుల కిందట సిబ్బంది తీసుకెళ్లారు. అయితే మరమ్మతులు చేయించే విషయంలో ఉన్నతాధికారులు చొరవ చూపకపోవడంతో వాహనం ఇంకా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో క్షతగాత్రులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్క మండలమైన కుక్కునూరు నుంచి 20 కి.మీ. ప్రయాణించి 108 వాహనం వచ్చేలోపే సమయం వృథా అవుతుండటంతో కొందరు ప్రైవేటు వాహనాలు కిరాయికి మాట్లాడుకుని వెళ్తున్నారు. ఇంకొందరు చేసేది లేక నొప్పాచ్చినా.. రక్తం కారుతున్నా.. కుక్కునూరు నుంచి వాహనం వచ్చేంత వరకు ఉగ్గబట్టుకుని ఎదురు చూస్తున్నారు. మన్యం మండలం కావడంతో కిరాయి వాహనాలు కూడా దొరక్క రోగులు సతమతమవుతున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించకపోవడం కొసమెరుపు. వాహనం మరమ్మతులు అయ్యే లోపు వేరే వాహనాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. రెండ్రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని 108 డీఎం నాగేశ్వరరావు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు కలెక్టర్ వెట్రిసెల్వి. స్థానిక కలెక్టరేట్‌లో సాయింట్ స్టాఫ్ కౌన్సిల్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఏపీఎన్‌జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఆంజనేయులు, ఏపా ఐకాస అమరావతి జిల్లా అధ్యక్షుడు కె.రమేశ్‌కుమార్, ఎన్జీయూ జిల్లా అధ్యక్షుడు పీటీవీఎన్ఎల్ నారాయణ తదితరులు హాజరై ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. 12వ పీఆర్సీ ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ఇవ్వాలని, ఆపరిష్కృత డీఏలు విడుదల చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమల్లోకి తేవాలని వారు కోరారు. కలెక్టర్ స్పందిస్తూ.. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఇన్‌ఛార్జి డీఆర్వో దేవకీదేవి, జడ్పీ సీఈవో జగదాంబ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చదువుకు పేదరికం అడ్డుకాదని ఏపీఎస్టీఏ రాష్ట్ర సహాధ్యక్షుడు జీజేఏ స్టీవెన్ అన్నారు. నగరంలో కల్వరి స్వస్థత మందిరం ట్రస్ట్ ఆధ్వర్యాన పేద విద్యార్థులకు బుధవారం ఉపకార వేతనాలు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ కాటూరి సుధాకర్ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు నలుగురికి రూ.20 వేలు, సీఆర్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థికి రూ.17,500 చొప్పున పంపిణీ చేశారు. ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దిడ్ల అంజిలో, ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్తాఫా అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఉపకార వేతనం అందజేస్తున్న స్టీవెన్

తణుకు పురపాలక సంఘం

పత్రికా ప్రకటన

తేది: 16-06-2026

తణుకు పురపాలక సంఘం 12వ వార్డు, సర్వే నెం. 299/3, 298/2లో గల విస్తీర్ణం 798.4 చ॥ గజములు అనుమతి పొందిన మాస్టర్ ప్లాన్ G.O.Ms.No. 480, Dt. 19-09-2000 ప్రకారము ఇరగవరం రోడ్డు నుండి కొమరవరం రోడ్డు వరకు 100' రోడ్డును అభివృద్ధి పరచుటకు రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (RDP)ను గౌరవ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్ & (RDDTP), రాజమహేంద్రవరం వారు RDP No. 7/2023/R, ది. 22-07-2023 ద్వారా అనుమతిని ఇచ్చియున్నారు. మరియు గౌరవ తణుకు మున్సిపల్ కౌన్సిల్ వారు సి.ఆర్.నెం. 349, తేది 10-12-2025 ద్వారా రోడ్డు విస్తరణ చేయుటకు ఆమోదం తెలిపియున్నారు.

అందుపై తణుకు నందు ప్రతిపాదిత రోడ్డు విస్తరణలో భాగముగా G.O.Ms.No. 4, MA & UD డిపార్ట్‌మెంట్, Dt. 09-01-2025 లో రూల్ నెం. XIV IN No. 169(1) (C) ప్రకారము ఏమైనా క్లైమ్‌లు మరియు అభ్యంతరములు (objections) ఉన్న యెడల 7 రోజులలోపు పురపాలక సంఘ కార్యాలయమునకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

సం/- **కమిషనరు,** తణుకు పురపాలక సంఘం

పాలాల్లోకి దూసుకెళ్లిన కారు

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం కన్నాపురం మార్గంలో కండ్రికగూడెం సమీపంలో మలుపు వద్ద బుధవారం కారు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయి బోల్తాపడింది. కంసాలికుంటకు చెందిన ఒక కుటుంబం తమ కుమారుడికి పశ్చిమగోదావరి జిల్లా వీరంపాలెం శివాలయంలో అక్షరాభ్యాసం చేయించి కారులో తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో కారులో నలుగురు ప్రయాణిస్తున్నారు. కారు బోల్తా పడటాన్ని గుర్తించిన స్థానికులు హుటాహుటిన లోపల ఉన్న వారిని బయటకు తీశారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

పిడుగుపాటుకు యువకుడి దుర్మరణం

ప్రసాద్ (పాత చిత్రం)

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం గారపాడులో బుధవారం పిడుగుపడి ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం కిష్టవరానికి చెందిన మాదల ప్రసాద్ (35) అనే వ్యవసాయ కూలీ దుర్మరణం చెందారు. ఎస్సై యు.గోవిందు తెలిపిన వివరాల ప్రకారం గారపాడుకు చెందిన పాతూరు బాబూజీ పొలంలో బుధవారం వరి విత్తనాలు వెదజల్లే పనులు చేసేందుకు కిష్టవరానికి చెందిన మాదల ప్రసాద్ (35) కూలికి వచ్చారు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులు వచ్చాయి. ఆ సమయంలో పిడుగు పడి ప్రసాద్ కుప్పకూలిపోయారు. కొన ఊపిరితో ఉన్న ప్రసాద్‌ను అక్కడున్న వారు హుటాహుటిన కారులో చికిత్స నిమిత్తం చిన్నఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని సోదరుడు వెంకటేష్ ఫిర్యాదుతో అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైలు నుంచి జారి పడి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైలు నుంచి జారి పడి యువకుడు మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... తణుకు సమీపంలో మంగళవారం రాత్రి 23 ఏళ్ల వయసున్న యువకుడు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడ్ని స్థానికులు తొలుత తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్సానంతరం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తణుకు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖాతాదారులకు తగిన న్యాయం చేస్తాం

ఏలూరు అర్బన్, జంగారెడ్డిగూడెం- న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలోని బ్యాంకు ఆఫ్ బరోడా శాఖలో బంగారాన్ని తాకట్టు పెట్టిన ఖాతాదారులకు తగిన న్యాయం చేస్తామని విజయవాడ ప్రాంతీయ మేనేజరు కిరణ్‌రెడ్డి తెలిపారు. బ్యాంకు తనిఖీలో బంగారు రుణ ఖాతాదారులకు సంబంధించి ఒక ఉల్లంఘన చోటుచేసుకున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే అన్ని బంగారు రుణ ఖాతాలపై పునఃపరిశీలన చేసి త్వరితం చర్యలు చేపట్టనున్నామన్నారు. ఇందుకు అర్హత కలిగిన ఆభరణాల మదింపుదారులు, అదనపు సిబ్బందిని నియమించినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి పిలుపు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో పల్స్ పోలియోపై టాస్క్ ఫోర్స్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 0-5 ఏళ్ల వయసున్న 2,00,073 మందికి చుక్కల మందు వేయాల్సి ఉందన్నారు. 1,094 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 4,814 మంది సిబ్బందికి విధులు కేటాయించామన్నారు. 28న అనివార్య కారణాలతో పిల్లలకు చుక్కలు వేయించలేకపోతే 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి వేయాలని ఆమె పేర్కొన్నారు. జడ్పీ సీఈవో జగదాంబ, డీఎంహెచ్‌వో యు.శోభ తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో కెమెరాల ఏర్పాటు: టీడీసీ

విద్యాసంస్థల యాజమాన్యాలతో సమీక్షిస్తున్న కలీం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాల బస్సుల్లో వారం రోజుల్లోపు డాష్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని రవాణా శాఖ ఉప కమిషనర్ షేక్ కరీం తెలిపారు. స్థానిక డీటీసీ కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రయాణ భద్రతపై సమీక్షించి మాట్లాడారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా అన్ని బస్సుల్లో తప్పనిసరిగా డాష్ బోర్డు కెమెరాలు అమర్చాలని ఎస్పీ ఆదేశించారని గుర్తుచేశారు. పిల్లల భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీవో శేఖర్, ఎంవీఐ, ఏఎంవీఐలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టిప్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, డోర్ నెం. 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫేసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా,

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రవణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 81217 65159 ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిసిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుటకు దిగువ తెలిసిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు, చిరునామా : శ్రీమతి. రాచి జానకి, భర్త: ఆర్. శ్రీనివాసరావు, డోర్ నెం. 4-328, ఐటిసి పెట్రోల్ బంకు దగ్గర, రామవరప్పాడు, విజయవాడ రూరల్, ఎన్టీఆర్ జిల్లా-521 108.

డిమాండ్ నోటీసు తేదీ : 14-01-2026 బకాయి మొత్తం: తేది. 14-01-2026 నాటికి రూ. 47,74,611/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తీసివేయబడును)

షెడ్యూలు ఆస్తి వివరములు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 458/16ఎలోని 148 చ॥గజాల స్థలం అందు డోర్ నెం. 14-61, అసెస్‌మెంట్ నెం. 2011తో క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 128/2023, తేది. 02-01-2023, గన్నవరం జెఎస్ఆర్‌వో, కృష్ణా జిల్లా ప్రకారం శ్రీమతి రాచి జానకి, భర్త: ఆర్. శ్రీనివాసరావు గారికి చెందినది. ఆస్తికి హద్దులు: తూర్పు : పంచాయితీ రోడ్డు, దక్షిణం: కట్టా పెరుమాళ్ళు గారి ఆస్తి, పడమర : లోయ తాతన్న మరి కొందరి ఆస్తి, ఉత్తరం : గోవాద నారాయణ మరికొందరి ఆస్తి, సదకదారి (3 అడుగులు వెడల్పు కె. గంగాభవాని).

ఈ నాలుగు హద్దుల మధ్య 148.00 చదరపు గజములు లేక 123.74 చదరపు మీటర్లు గల నివేశన స్థలమున్నూ, అందు అసెస్మెంట్ నెం. 2011, డోర్ నెం. 14-61గల ఆర్ సి సి గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లు గల దాబా భవనము, సదరు యింటికి అమర్చబడిన యావత్తు గృహోపకరణములున్నూ, నెం. 1512083322001740, 1512083322000314 గల కరెంటు సర్వీస్‌లు, వగైరాలతో కూడిన ఆస్తి సమస్త యూజ్‌మెంట్ హక్కులతో సహా కలదు.

రిజర్వ్ ధర: రూ. 28,46,000/- ధరావత్తు : రూ. 2,84,600/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-